# The Word of Truth

# సత్యవాక్యము

క్రైస్తవ తెలుగు మాస పత్రిక

# రేడియో శ్రీలంక ద్వారా క్రీస్తు సంఘముల సువార్త ప్రసారములు

తెలుగు — సత్యవాణి

ఆదివారము **నుండి** శనివారమువరకు మధ్యాహ్నం **2-30** గంటలకు

హిందీ — సత్య సుసమాచార్

మంగళవారము, గురువారము, శుక్రవారము — 9-00 to 9-15 P. M.

శనివారము — 9-45 to 10-00 P. M

ఇంగ్లీషు — **The Voice of Truth**

ఆదివారము 10-15 to 10-30 P. M.

మంగళవారము — 9-30 to 9-45 P. M.

తమిళం — **The Way of Truth**

మంగళవారము — 5-30 to 5-45 P. M.

గురువారము — 6-45 to 7-00 P. M.

శుక్రవారము — 6-45 to 7-00 P. M.

మలయాళం — **The Voice of Truth**

మంగళవారము — 3-45 to 4-00 P. M.

శుక్రవారము — 3-45 to 4-00 P. M.

---

ఈ కార్యక్రమములను అందరు వినండి. అందరికీ విన్పించండి.

తెలుగు, ఇంగ్లీషు భాషలలో లభ్యమగు ఉచిత బైబిలు కరస్పాండెన్సు కోర్సు కొరకు ఈ దిగువ చిరునామాకు వ్రాయ

**SATYA VANI**
**P. O. Box 80, KAKINADA-533 001**

# సత్యవాక్యం

క్రైస్తవ మాసపత్రిక

**P.O. Box. 80, KAKINADA–533 001.**

*Editor* .
J.C CHOATE

*Managing Editor*
JOSHUA GOOTAM

Pleading for restoration of pure New Testament Christianity.

సంచిక 6 జనవరి 1981 సంపుటి 1

## సంపాదకీయము

## ఆత్మ ఖడ్గము

*(The Sword of the Sprit)*

మొదటి శతాబ్దములో క్రొత్త నిబంధన వ్రాయబడు సమయానికి ప్రజలు తుపాకిలనుగాని, ఆధునిక మారణాయుధములనుగాని ఎరుగరు. గాని వారు కత్తులను, ఖడ్గములను, కవచములను మొదలగు వాటిని ఎరుగుదురు. గనుక పౌలు క్రైస్తవుని ఒక సైనికునిగా పోల్చి అతడు దేవుని సర్వాంగ కవచమును ధరించుకొనవలెనని హెచ్చరించి నప్పుడు అతని ఆయుధము దేవుని వాక్యమను ఆత్మఖడ్గమని సూచించెను (ఎఫెసీ 6:17). "ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగాఉండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయముయొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది"య

హెబ్రీ పత్రిక లేఖకుడు వ్రాసెను (హెబ్రీ 4 : 12). గనుక "దేవుని యెదుట యోగ్యునిగాను సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనపరచుకొనుటకు జాగ్రత్తపడుము" అని పౌలు యౌవన సువార్తికుడైన తిమోతిని హెచ్చరించెను (2 తిమో 2 : 15).

పైన చెప్పబడిన వచనములలో అనేక సత్యములు కనబడుచున్నవి. మొదటిగా దేవుని వాక్యము ఖడ్గము వంటిదియని చెప్పబడెను. దీని ఉద్దేశమేమంటే, ఖడ్గము వాడియైనది, యుద్ధభూమిలో నుపయోగింపబడు ఒక ఆయుధమది. మరియు ఆత్మరక్షణార్థము ఉంచుకొనే ఒక పరికరము. అది ఈ ప్రయోజనముల కుపయోగపడునట్లు దానిని వినియోగించువాడు దానిని ఎరిగినవాడై యుండవలెను, దా
ప్రయోజనమును గుర్తించినవాడై దానిని సరిగా నుపయోగించువాడై యుండవలెను. వీటిని గూర్చి ఎవడైనను అజ్ఞానియైయుండి, దాని వినియోగించుటలో అనుభవము లేనివానిగాను ఉన్నయెడల దా
ప్రయోజనము శూన్యమగును లేదా అది చాల అపాయకరమగు
సరిగదా అతని నాశనమునకు కారణమగును.

ఇదేసంగతి ఆత్మ ఖడ్గమైన దేవుని వాక్య విషయములో సత్యమగును. దానిని వినియోగించిన రీతినిబట్టి అది ఒకనికి ఆశీర్వాదములను తెచ్చును లేదా నాశనము చేయును. దేవుని వాక్యము చులకనగా నెంచరాదు కాని అది దేవుని నుండి వచ్చునదని గ
వించవలెను, గనుక సరిగా నుపయోగించవలెను.

దేవుని గ్రంథములో వ్రాయబడిన సంగతులు మనము వి
సించునట్లు వ్రాయబడెను (యోహాను 20 : 30-31). దేవుని వా
మును వినుటవలన విశ్వాసము కలుగునని పౌలు చెప్పుచున్నాడు (రోమ
10 : 17). మనము వాక్య ప్రకారము ప్రవర్తించువారై యుండవ

ననియు; స్వాతంత్ర్యమిచ్చు సంపూర్ణ నియమములో నిలుకడగా యుండవలెననియు యాకోబు చెప్పుచున్నాడు (యాకోబు 1:22, 25). ఆయన ఆజ్ఞలను మనము గైకొనవలెననియు, ఆయన వాక్యమే సత్యమనియు, అది మనలను స్వతంత్రులనుగా చేయుననియు క్రీస్తు చెప్పుచున్నాడు (యోహాను 14 : 15; 17 : 17; 8:32). ఆయన వాక్యము నిత్యము నిలుచుననియు, అంత్య దినమున మనలనది తీర్పు తీర్చుననియు ఆయన మరల చెప్పుచున్నాడు (మత్తయి 24:35; యోహాను 12:48), అందువలన మనము సత్యమును ప్రేమించి, విశ్వసించి, దానికిలోబడి నై పుణ్యతతో దానిని వినియోగించవలెను.

ప్రభువుయొక్క వాక్యమును మనము వినుటకు, విశ్వసించి దానికి లోబడుటకు నిరాకరించిన యెడల దానిని గూర్చి మనకు ప్రేమలేదు. అజాగ్రత్తగా దాని నుపయోగించుదుము, మరియు చులకనగా ఎంచుదుము. మనము దానికి కలిపిన, దానినుండి తీసివేసిన, దానిబదులుగా వేరొక దానినుంచిన, మనము దానిని సరిగా వినియోగించకపోయిన లేదా అసత్యముతో మిళితముచేసి దానిని బోధించిన అది మనలను రక్షించదు సరిగదా దానినట్లు వినియోగించువారినది శిక్షించి నాశనము చేయును.

దేవుని వాక్యము వలన మనము రక్షింపబడవలెనుగాని శిక్షింపబడరాదు. దేవుని వాక్యమును వినియోగించుట ద్వారా ఆత్మలను ప్రభువు నొద్దకు రక్షణలోనికి నడిపించవలెను గాని వారి నాశనమునకు కాదు. గనుక మనము సత్యమును ప్రేమించి దానిని అన్వేషించువారిగను, సత్యమును గ్రహించి, విశ్వసించి, దానికి విధేయతచూపి ఇతరులకు దానిని బోధించునట్లు దేవుని వాక్యమును దివారాత్రులు ధ్యానించువారిగ మనముండవలెను.

దీనినంతటిని బట్టి దేవుని చిత్తము మానవునికి బయలుపరచబడెనని చెప్పుటవశ్యము. మనమాయన వాక్యమును కలిగియుండి సత్యమును తెలిసికొనవలెనని ఆయన కోరుచున్నాడు. సత్యముకంటె తక్కువైన దేనితోను మనము సంతృప్తి జెందరాదు. అయితే మనము దానిని కనుగొని దానికి విధేయత చూపినప్పుడు మనము దానిని ఇతరులకు సరిగ ఉపదేశించునటు దానిని చదివి ధ్యానిస్తు యుండవలెను. దేవుని వాక్యమును సరిగ నభ్యసించనివాడు మోసగించబడి ఈడ్చుకొనపోబడును. లేదా అతడు నిరుత్సాహపడి విరమించుకొనగోరును. నేటి క్రైస్తవ లోకము అతని పైకి విసరు ప్రశ్నలకతడు జవాబీయలేని యెడల తాను బోధించ యత్నించు వారిలో తన పలుకుబడిని కోల్పోవును. అతని బైబిలు జ్ఞానము స్వల్పమైనయెడల అతడు బహుశ అసత్యమును బోధించవచ్చును. గనుక అతడు సత్యమును బోధించునట్లును అసత్యమును ఖండించునట్లును మరియు అతనిపైకి వచ్చు మతసంబంధమైన ప్రశ్నలకు తగు రీతిగ జవాబిచ్చునట్లును అతడు సరిగ సిద్ధపడి యుండవలెను. ఒకడు దేవుని వాక్యమును సరిగ యెరిగిన వాడయినట్లయిన అతడు దానిని సరిగ నుపదేశించుటకు సిద్ధపడును.

భారత దేశములో క్రీస్తు సంఘము ఇంకా యౌవన దశలోనే యున్నది; మరియు రక్షణ పొందుట కేమి చేయవలెనో దానిని మాత్రమే ఎరిగి మార్పుజెందిన వారనేకులున్నారు; మరియు అనేకులు తక్షణమే వెళ్లి బోధించుటకు, ఉపదేశించుటకు ఆసక్తి కలిగిన వారున్నారు. అంతే కాదు క్రొత్తగా మార్పుజెందినవారికి బోధించి శిక్షణ నిచ్చుటకు సరిపడినంతమంది బోధకులు, ఉపదేశకులు అనుభవముగల సభ్యులు లేనందున మార్పుజెందిన వారిలో అనేకులు ఆత్మీయ ఆకలి వలన చనిపోయే ప్రమాదమున్నది; మరియు వారికి తెలిసినదంతా అదే గనుక అనేకులు అసత్యమును బోధిస్తుయుందురు. తత్ఫలితముగా సంఘము చీలికలై

ఆయా ఏరియాలలో యున్న బోధకుల యొక్క శక్తి సామర్థ్యములను బట్టి వారి ననుసరిస్తూ వారికున్న స్వల్ప జ్ఞానముతో నడిపింపబడుచు యుందురు. సంఘము క్రీస్తు సంఘమని పిలువబడుచున్నను అదొక డినామినేషన్‌గా తయారై ప్రభువు నకంగీకారయోగ్యముకాని దగును.

ఇట్టి పరిస్థితిని మనము బాగుచేయుటెట్లు? ఈపనిని మొదట మనము మనతోనే ఆరంభించవలెను. దేవుని వాక్యమునందలి అనుభవమును ఎక్కువ కలిగియుండు నిమిత్తము దేవుని వాక్యమును మనం ఎక్కువ చదువవలెను. ప్రభువు సువార్తకు లోబడిన వెంటనే వెళ్ళి సువార్త ప్రకటించవలెనని కోరుచున్నంత మాత్రాన సరిపోదు. మొదటి సంగతులు మొదటనే చేయవలెను. ఆత్మీయముగా అనుభవము కలిగి ప్రభువు పనిచేయుటకు సిద్ధపడుటకు కొంత సమయమవుసరము. ఒక బోధకుడు ఒకడి నామినేషన్‌ను విడిచిపెట్టి క్రైస్తవుడై, క్రీస్తుసంఘస్తుడైనను అతడు దేవుని వాక్యమును తక్షణమే బోధించుటకు సిద్ధపడియుండలేడు. సత్యముయొక్క ప్రాథమిక సూత్రములను సంపూర్తిగ గ్రహించుటకును, అతడు చేసినదానిని బోధించబోవు దానిని సంపూర్తిగా గ్రహించుటకును లేఖనములను పఠించి ధ్యానించుటకును అతనికి కూడ సమయమవుసరము.

దేవుని వాక్యమును నిజముగా బోధించ సిద్ధపడువారు దేవుని వాక్యమును దివారాత్రులు ధ్యానించవలసిన అవుసరత ఎంతోయున్నది. అట్టివారు సిద్ధపడుటకు బైబిలుతోసహా చదువుకొను నిమిత్తము మా వద్ద అనేక భాషలలో అనేక పుస్తకములున్నవి. సంఘారాధనలకు హాజరగుచు, క్రీస్తు సంఘములు చేయుచున్న రేడియో ప్రసారములను వినుచు, స్కూల్ ఆఫ్ ప్రీచింగ్‌కు (బోధకుల తర్ఫీదు పాఠశాలకు) హాజరైన యెడల దేవుని వాక్యమును బోధించుటకు తీవ్రమైన ఆసక్తిగల వారు ప్రజలను నాశనములోనికి నడుపక రక్షలోనికి నడిపించువారుగ తమ్మును తాము తయారు చేసికొనగలరు.

నిజానికి మనకు బోధకులు, చాలమంది బోధకులు అవసరము.
ప్రతి క్రైస్తవుడుకూడా వారిచుట్టుయున్న వారికి బోధించుటఎంతో అవస
రము. అయితే యిది ప్రయోజన కారిగ యుండవలెననిన వారికి దేవుని
వాక్యజ్ఞాన మవసరము. దానిని వారు యితరులతో పంచుకొనుటవస
రము. ఈ దేశములో క్రీస్తు సువార్తవ్యాప్తి చేయుటకును, క్రీస్తు సంఘము
లను ప్రతి గ్రామములోను పట్టణములోను స్థాపించుటకుఏమైతే అవసర
మున్నదో దానిని అప్పుడు మాత్రమే చేయగలము. నాశనమునకు గాక
రక్షించుటకొరకు ఆత్మ ఖడ్గమును మనము వినియోగించుటకు దేవుడు
మనకు సహాయము చేయునుగాక !!

–) * (–

# పరలోక మార్గము

## (The way to Heaven)

రెండే రెండు మార్గములున్నవి - ఒకటి నరకమునకు మరొకటి మోక్షమునకు నడుపును (మత్తయి 7:13, 14).

1. రక్షణ పొందుటకు నేనేమి చేయవలెను ?

   1. దేవుని వాక్యమును వినవలెను (రోమా 10:11-18; యోహాను 8 : 32).
   2. క్రీస్తునందు విశ్వసించవలెను (యోహాను 20:31; హెబ్రీ 11:6)
   3. గత పాపములన్నిటి విషయమై మారుమనస్సు బొందవలెను (లూకా 13:3; అపొ. కా. 17: 30)
   4. క్రీస్తునందలి విశ్వాసము నొప్పుకొనవలెను (మత్తయి 10 : 32 రోమా 10:10)
   5. గతపాపక్షమాపణ నిమిత్తము క్రీస్తులోనికి బాప్తిస్మము (నీటిలో

ముంచడము) పొందవలెను (రోమా 6 : 4; కొలస్స 2 : 12; అపొ.కా. 2:38; మార్కు 16:16; గలతీ 3 :26, 27; 1 పేతురు 3:21; అపొ. కా. 22:16; 8:36–38; యోహాను 3:5)

2. నేను ఏ సంఘములో చేరవలెను ?

1. ఏ సంఘములోను కాదు. నీవు క్రీస్తు సంఘములో నీకు నీవే చేరలేవు.

2. ఒకడు ఏవిధముగా క్రైస్తవుడయ్యెనో అదేవిధముగా క్రీస్తు సంఘ సభ్యుడగును (అపొ. కా. 2:41)

3. క్రీస్తు నిన్ను తన సంఘములో చేర్చునీయుము (అపొ. కా, (2:47). నీవు ఆయనయందు విశ్వసించి, మారు మనస్సుపొంది, ఒప్పుకొని బాప్తిస్మముపొంది నప్పుడు ఆయనే నిన్ను తన సంఘముతో చేర్చును.

4. ఒకే ఒక్క క్రొత్త నిబంధన సంఘమున్నది (మత్తయి 16:18).

ఎ) ప్రభువు ఒక్కడే, విశ్వాస మొక్కటే, బాప్తిస్మము ఒక్కటే (ఎఫెస్సీ 4:5)

బి) శరీర మొక్కటే (ఎఫెసీ 4:4)

సి) సంఘమే ఆయన శరీరము (ఎఫెసీ 1:22, 23; కొలస్స 1:18)

డి) గనుక నిజమైన క్రొత్త నిబంధన సంఘము ఒకే ఒక్కటున్నది.

3. ఎవడైనను క్రొత్త నిబంధన సంఘమునకు వెలుపలయుండి రక్షింపబడగలడా ?

1. రక్షింపబడలేడు. సంఘమును క్రీస్తు తన స్వరక్తముతో కొనెను (అపొ.కా. 20:28)

2. ఆయనే శరీరమునకు (సంఘమునకు) రక్షకుడు (ఎఫెసీ 5.23)

3. రక్షింపబడిన వారందరు సంఘములో చేర్చబడుదురు (అపొ.కా. (2 : 47). క్షేమకరమైన మార్గమును నీవెందుకు అవలంభించరాదు !

4. క్రీస్తు సంఘమును నీవేల పరిశోధించవలెను?

1. దానిని గూర్చి నీవు క్రొత్త నిబంధనలో చదువ వచ్చును (రోమా 16:16)
2. బైబిలు తప్ప వేరొక ప్రమాణము దానికిలేదు, క్రీస్తునామము తప్ప దాని సభ్యులు వేరొక నామమును ధరించరు (1 పేతురు 4:16; అపొ.కా. 11:26)
3. బైబిలు మాట్లాడుచోట అది మాట్లాడును; బైబిలు మౌనియైనచోట అది మౌనియగును (1 పేతురు 4.11).
4. సంఘము యొక్క ఏకైక శిరస్సుగా క్రీస్తును అది మహిమ పర్చును (కొల 1:12)
5. క్రొత్త నిబంధన మాదిరి ననుసరించి దాని ఆరాధన క్రమ ముండును (యోహాను 4:24; అపొ.కా. 20:7; ఎఫెసీ 5:19)
6. వివాదాస్పదమైన బోధనాంశములన్నిటిని గూర్చి లేఖనములను బట్టి ఐక్యత సాధించగలము అని అది బోధించును (1 కొరింథి 1:10; యోహాను 17:21)
7. క్రీస్తునందలి విశ్వాసులందరు ఏకమై యుండవలెనని క్రీస్తు సంఘము విజ్ఞాపన చేయుచున్నది (1 కొరింథి 3:1-5; ఎఫె 4:4-6)
8. అనేక మతశాఖగాని, మతశాఖల కలయికగాని కాదు; గాని అది క్రీస్తు శరీరము (కొలస్స 1:18). దాని స్థాపకుడు క్రీస్తే (మత్తయి 16:18)
9. దాని ముఖ్యోద్దేశము — సువార్తద్వారా ప్రజలను క్రీస్తునొద్ద నడిపించి ఆత్మలను రక్షించుట, భక్తిగల జీవితమును గరపుట మరియు ఆపదలలో నున్నవారిని ఆదుకొనుట (1 కొరిం 15:1-4; గలతీ 6;9).

10. దాని భవిష్యత్తు — క్రీస్తుతో నిత్య మహిమ (1 థెస్స 4:17).

5. నేను పరలోకమునకు ఎందుకు వెళ్ళగోరెదను ?

1. నరకముయొక్క భయంకర స్థితినిబట్టి పరలోకమునకు వెళ్ళగోరెదను (ప్రకటన 21:8).

2. పరలోకముయొక్క మహిమా సౌందర్యములను బట్టి వెళ్ళగోరెదను (ప్రకటన 21:23)

3. నమ్మకముగా యున్నవారికి దొరుకు సుఖశాంతి కొరకు వెళ్ళగోరెదను (యోహాను 14:1-3; 1 కొరింథీ 2:9)

4. అందులభించు సహవాసము కొరకు అనగా అన్ని కాలముల నుండి రక్షింపబడినవారి సహవాసము కొరకు నేను పరలోకమునకు వెళ్ళగోరెదను.

నీవు నీ నిత్య జీవితాన్ని ఎక్కడ గడిపెదవు ?

6. క్రైస్తవ జీవితమును జీవించుట.

1. పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనవలెను (2 పేతురు 1:10; 1 కొరింథీ 10:12)

2. క్రైస్తవ సద్గుణముల నలవరచుకొనవలెను (2 పేతురు 1:5-7).

3. దేవుని వాక్యమును చదువవలెను (2 తిమో 2:15)

4. పవిత్రమైన భక్తిగల జీవితమును జీవించవలెను (మత్తయి 5:16; తీతు 2:12; రోమా 8:13).

5. సువార్తను బోధించి ఉపదేశించవలెను (మత్తయి 28 : 19; మార్కు 16:15).

6. క్రైస్తవుడు పాపము చేసినప్పుడు దాని విషయమై మారుమనస్సు పొంది క్షమాపణకొరకు దేవుని ప్రార్థించవలెను. మరెన్నడు పాపము చేయకుండుటకు నిశ్చయించుకొనవలెను (అపొ. కా. 8:22).

7. దేవుని ఆత్మతోను, సత్యముతోను ఆరాధించుటకు ప్రతి ఆది వారమున కూడుకొనవలెను (హెబ్రీ 10:25; అపొ.కా. 20:7; యోహాను 4:24)

7. లేఖనార్థమైన ఆరాధనాంశములు :

1. పాటలు పాడుట (క్రొత్త నిబంధన ఆరాధనలో వాద్య సంగీతము ఎన్నడు వినియోగింపబడలేదు). (మత్తయి 26 : 30; కొలస్స 3:16; ఎఫెసి 5:19)
2. ప్రార్థన (రోమా 12:12; ఎఫెసీ 6:18)
3. వాక్యోపదేశము-బైబిలు పఠనము (కొలస్స 4:16; 2 తిమో 2 : 15)
4. ప్రభురాత్రి భోజనము (మత్తయి 26 : 26 – 29; మార్కు 14:22–25; అపొ.కా. 20:7; 1 కొరింథీ 11:23–29).
5. కానుకలిచ్చుట (1 కొరింథీ 16:2; 2 కొరింథీ 9:7).

ప్రతి ప్రభువు దినమందు నీవీ యాజ్ఞలకు లోబడుచున్నావా!

8. నీవు ఆరాధనకు ఎందుకు వెళ్ళవలెను ?

1. నీవు వెళ్ళవలెనని ప్రభువు ఆశించుచున్నాడు (హెబ్రీ 10:25)
2. క్రీస్తు అక్కడ ఉండును (మత్తయి 18:20).
3. క్రైస్తవులు అక్కడ ఉందురు.
4. నీకు ఆ యాత్మీయాహార మవుసరము.
5. నీబిడ్డలకును, ఈలోకమునకును ఒక మాదిరి నెలకొల్పుము.
6. సంఘమునకు నీవు, నీకు సంఘము అవుసరము.

మరణపర్యంతము నమ్మకముగా యుండుము (ప్రకటన 2: 10)

9. దేవుని బిడ్డయైన వాడు నశించునా ?

1. 23,000 మంది ఒకే దినమందు నశించిరి (1 కొరింథీ 10:8).
2. "మీరు కృపలోనుండి తొలగిపోయి ఉన్నారు" (గలతీ 5:4)
3. మొదటి స్థితికంటె కడపటిస్థితి ఘోరము (2 పేతురు 2:20, 21

4. బయటపడవేయబడిన ఒక సేవకుడు (మత్తయి 25:30)
5. పడిపోవుదురు (హెబ్రీ 6:6; లూకా 8:13)
6. విశ్వాస విషయమై ఓడ బద్దలై పోయినవారున్నారు (1 తిమో 1:19, 20)
7. బయట పడవేయబడి కాల్చబడుదురు (యోహాను 15:6)
8. క్రీస్తు వారిని నోటినుండి ఉమ్మివేయును (ప్రకటన 3:16)

"మీరు పడిపోకుండ జాగ్రత్తగా చూచుకొనుడి" (1 కొరింథి 10:12). మీస్థానిక క్రీస్తు సంఘ ఆరాధనలకు మీరు, మీ కుటుంబము, మీ మిత్రులు ప్రేమతో ఆహ్వానింపబడుచున్నారు. రండి! మనమంతా కలసి దేవుని వాక్యమును ధ్యానిద్దాం!!

(W. A. B.)

# క్రియలులేని విశ్వాసము మృతము

లోకములో ప్రభువైన యేసునందు విశ్వాసముంచుచున్నామని చెప్పువారనేకులు కలరు. కాని విశ్వాసమను మాట యొక్క భావము గ్రహించువారు బహు తక్కువగా యున్నారు. అనేకమంది అపొ. పౌలు రోమా 10:9 లో యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడాయనను మృతులలో నుండి లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు అను మాటనుబట్టియు ఎఫెసీ 2 : 8 లో మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారు అని చెప్పుటవలనను, తన్ను ఎందరంగీకరించిరో వారి కందరికి అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను అని యోహాను 1:12 లో చెప్పబడిన ప్రకారము విశ్వాసమూలమున మాత్రమే రక్షింపబడుదురని తలంచుచున్నారు. అయితే భక్తుడైన యాకోబు ఇట్లు చెప్పెను: నా సహోదరులారా క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని

చెప్పినయెడల ఏమి ప్రయోజనము, అట్టి విశ్వాసమతని రక్షింపగలదా! (యాకోబు 2:14). మనుష్యుడు విశ్వాసమూలమున మాత్రముకాక క్రియల మూలమున నీతిమంతుడని యెంచబడునని యాకోబు 2:24 లో చెప్పబడెను. ఈయుగ్గురు చెప్పినది సత్యమే. ఒకడు రక్షింపబడవలెనంటే విశ్వాసము క్రియలు కూడ అవసరమై యున్నవి. బైబిలు చెప్పు దానిలో భిన్నత్వములేదు. కాని మనుష్యులు గ్రహించుకొనుటలో పొరబడుచున్నారు. నీనెవె వారు యోనా ప్రకటన విని మారు మనస్సు పొందినట్లు యోనా 3వ అధ్యా. లో చూడగలము. ఒకరోగి విషయమై చూచినట్లైతే డాక్టరు ఏమి చెబితే తూ. చ. తప్పకుండా చేయును. ఎందువలన! అతనికి డాక్టరుపైగల విశ్వాసము. ఒకవేళ అతడు కొన్నిటిని ఆచరించి మరికొన్నిటిని విడిచినయెడల వ్యాధి పూర్తిగా నివారణ మగునా! కాదు. భక్తుడైన మోషే. గొప్ప సాత్వికుడని పేరు గాంచెను. దేవుని గృహమంతటిలో నమ్మకముగా యుండెను. లక్షలాది ఇశ్రాయేలీయులకు నాయకుడుగా యుండి 40 సంవత్సరములు నడిపించెను. కాని దేవుని ఆజ్ఞను మీరెను. నీళ్ళకొరకు హోరేబులో బండతో మాట్లాడుమని సెలవియ్యగాఅతడుబండను కొట్టెను.ఆచిన్న తప్పిదమును బట్టి అతడు వాగ్దాన భూమియైన కానానును చూచెను గాని దానిలో ప్రవేశించుటకు అర్హత లేకపోయెను. అదే ప్రకారముగా దేవుని ఆజ్ఞలన్నియు మనము నెరవేర్చినప్పుడే పరలోకమును స్వతంత్రించుకొనగలము. మన పితరుడైన అబ్రహాము తనకు వృద్ధాప్యములో కల్గిన ఒకే ఒక్క బిడ్డను దేవుడు తనకు బలిగా యిమ్మని అడిగినప్పుడు సందేహించకుండా వెంటనే బలి యిచ్చుటకు సిద్ధపడి దేవుని యెడల ఆయనకుగల విశ్వాసమును రుజువుచేసికొనెను. (ఆది.కా. 22 అధ్యా.) అదే ప్రకారముగా రాహాబను వేశ్య కూడ దూతలను చేర్చుకొని వేరొక మార్గమున వారిని వెలుపలకు పంపివేసినప్పుడు క్రియల మూలముగా నీతిమంతురాలని యెంచబడెను. (యాకో. 2:25) తన కుటుంబ

మును రక్షించుకొనెను. (యెహోషు 2 అధ్యా.)ఇంకను బైబిలులో అనేక మందిని చూడగలము. హేబెలు, హనోకు, నోవహు, దావీదు, దానియేలు మొదలగువారు. (హెబ్రీ 11 వ అధ్యా.) కావున విశ్వాసము క్రియలు లేనిదైతే అది ఒంటిగా ఉండి మృతమైనదగును. యాకో 2:17. ప్రాణములేని శరీరమేలాగు మృతమో అలాగే క్రియలులేని విశ్వాసమును మృతమని చెప్పబడెను. యాకో 2:26.

కావున ప్రియ చదువరీ నీకుగల విశ్వాస మెటువంటిదో పరీక్షించుకో. ఒకవేళ నీ విశ్వాసము క్రియలులేనిదైతే నిష్ఫలమైనదని గ్రహించి ప్రభువు సన్నిధిలో ఒప్పుకో. ఎందుకనగా మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును. 1 యోహా 1:9.ఎందుకనగా అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును అని సామె 28 : 13 లో చెప్పబడెను. ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున అవి మంచివైనను సరే, చెడ్డవైననుసరే దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరమును క్రీస్తు న్యాయ పీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును. 2 కొరింథీ 5 : 17. యేసు యిట్లు చెప్పెను. ఇదిగో. త్వరగా వచ్చుచున్నాను. వాని వాని క్రియ చొప్పున ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నాయొద్ద ఉన్నది. ప్రక 22 : 12. కావున ప్రభువు రాకడ, ప్రాణం పోకడ మనకు తెలియదు. రేపేమి సంభవించునో మీకు తెలియదు. మీ జీవమేపాటిది మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంటివారే యని యాకోబు 4:14 లో చెప్పబడెను. కాబట్టి బుద్ధిగల కన్యకలవలె సిద్ధపడి యుండుము. అప్పుడు నిత్యజీవము అనుగ్రహించబడును.

— పి. ఫిలేమోన్

# నిత్య వాక్యము
## (*The Eternal Word*)

ఇంచుమించు రెండువేల సంవత్సరముల క్రీతము, "ఆకాశము భూమియు గతించునుగాని నా మాటలు ఏ మాత్రమును గతింపవు" అని యేసు ప్రభువు పలికెను. యేసు ప్రభువు నిత్యుడు, ఆయన మాటలు నిత్యమైనవి. మనము చెప్పు మాటలు మనలోని భావములను వ్యక్తపరచే గురుతులు. దేవుని మాటలు దేవుని మనస్సును మానవుల భాషలో వ్యక్తపరచును. గనుక దేవుని చిత్తమును మానవు లెరుగవలెనంటే దేవుని వాక్యమును వారు చదువవలెను. దాని ననుసరించవలెను. లిఖింపబడి యున్న దేవుని వాక్యమును నిర్లక్ష్యము చేయుటయే నేటి లోకము చేయుచున్న గొప్ప పాపమువలె కన్పించుచున్నది. దేవుని వాక్యము అతి శక్తివంతమైనది.

ఈ ప్రపంచములు దేవుని వాక్యమువలన నిర్మాణమైనవి. నే నెవరిని? ఎక్కడ నుండి వచ్చితిని? ఎక్కడకు వెళ్లుచున్నాను? అను ప్రశ్నలను మనలో మనం తరచు అడుగుచుందుము. వేలకొలది సంవత్సరముల నుండి ప్రజలు అడుగుచున్న ప్రశ్నలివి. వీటికి జవాబు లిచ్చుటకు మానవులు చేసిన ప్రయత్నములు అనేక గ్రంథాలయములను నింపియున్నవి. మన మేలాగు జీవించుచున్నామో శాస్త్రజ్ఞులు, వేదాంతులు చెప్పగలరుగాని ఎక్కడ నుండి వచ్చితిమో చెప్పలేరు. దేవుడొక్కడు మాత్రమే దానిని చెప్పగలడు. సమస్తము ఎటు కలిగెనో బైబిలు ఒక్కటి మాత్రమే చెప్పుచున్నది. "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను. సమస్తము ఆయన మూలముగా కలిగెను. కలిగియున్న దేదియు ఆయన లేకుండ కలుగలేదు" (యోహాను 1:1-3). "యెహోవా వాక్కు చేత ఆకా

ములు కలిగెను. ఆయన నోటి ఊపిరిచేత వాటి సర్వ సమూహము కలిగెను. సముద్ర జలములను రాశిగా కూర్చువాడు ఆయనే. అగాధ జలములను కొట్లలో కూర్చువాడు ఆయనే. లోకులందరు యెహోవా యందు భయభక్తులునిలుప వలెను. భూనివాసు లందరు ఆయనకు వెరవవలెను. ఆయన మాట సెలవియ్యగా దాని ప్రకార మాయెను. ఆయన ఆజ్ఞాపింపగానే కార్యము స్థిరపరచబడెను" (కీర్తన 33:6–9). "ప్రపంచములు దేవుని వాక్యము వలన నిర్మాణమైనవనియు, అందును బట్టి దృశ్యమైనదికనబడెడు పదార్థములచే నిర్మింపబడ లేదనియు విశ్వాసముచేత గ్రహించుకొనుచున్నాము" (హెబ్రీ 11:3). సమస్త ప్రాణులకు ఆధారభూతుడు ఆయనే. జీవము ఆయనచే ఉద్భవించెను.

ఈ విశ్వమంతయు అనాధారముగా గాక దేవుని వాక్యముపై ఆధారపడి చలించుచున్నది. దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. "ఆయన ఆ కుమారుని సమస్తమునకు వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను. ఆయన దేవుని మహిమయొక్క తేజస్సును, ఆయన తత్వముయొక్క మూర్తిమంతమునై యుండి తన మహత్తుగల మాట చేత సమస్తమును నిర్వహించుచున్నాడు" (హెబ్రీ 1:2, 3). ఈ లోకమునంతటిని దేవుడు ఒకసారి గొప్ప జలప్రళయము ద్వారా నాశనముచేసెను (2 పేతురు 3:5–7, ఆది. 6). అది అప్పుడు పాపముతో నిండియుండెను. గనుక నాశనము చేయబడెను. ఆయన రెండవసారి ఈ పాపపు లోకమును నాశనము చేయబోవుచున్నాడు. అప్పుడాయన దానిని,అగ్నితో నాశనము చేయును. "ఆదినమున ఆకాశములు మహాధ్వనితో గతించిపోవును, పంచభూతములు మిక్కుటమైన వేండ్రముతో లయమైపోవును, భూమియు దానిమీదనున్న కృత్యములును

కాలిపోవును. ఇవన్నియు ఇట్లు లయమై పోవునవి గనుక, ఆకాశములు రవులుకొని లయమైపోవునట్టియు పంచభూతములు మహావేంద్రముతో కరిగిపోవునట్టియు దేవుని దినపు రాకడకొరకు కనిపెట్టుచు దానిని ఆశతో అపేక్షించుచుండవలెను' అని 2 పేతురు 3:10–12 లో వ్రాయబడి యున్నది.

పాతనిబంధనలోని అద్భుతములన్నియు దేవుని వాక్యము వలన జరిగెను. అద్భుతములు ప్రకృతి సంబంధముగా సహజమైనవి కావు, అవి ప్రకృతికి మించినట్టివి. దేవుడు సర్వశక్తి మంతుడు. అనేకమందిని కొనిపోవు జలంతర్గాములను మానవుడు తయారు చేయగలిగినయెడల ఒక మానవుని తన కడుపులో తీసికొనిపోవు పెద్దచేపను దేవుడు చేయగలడనుట సమంజసమే. వందలకొలది మైళ్ళ దూరములోనున్న వారితో మాటలాడుటకు మానవుడు టెలిఫోనుకనిపెట్ట గల్గినయెడల, ఈ విశ్వమంతటికీ కర్తయైన దేవుడు తన కిష్టమువచ్చిన రీతిగా మాటలాడగలడనుట సమంజసము కాదా? సంఖ్యా 20:7–13 లో మోషే ఒక కర్రను దేవుని వాక్యమునకు గురుతుగా వినియోగించెను. యెహోషువా 10:12, 13 లో సమస్త ప్రాకృతి దేవుని మాటకు లోబడునని యెహోషువా నిరూపించెను. దేవుడు ఈ విశ్వము నంతటిని ఆపుచేయగలడా? అవును, ఆయన సూర్యుని నిలిపివేసెను. విశ్వాసములోయున్న శక్తి ఎంతగొప్పదో యేసు మత్తయి 17:20 లో ఇట్లు వివరించెను: "మీకు ఆవగింజంత విశ్వాసముండిన యెడల ఈ కొండను చూచి - ఇక్కడ నుండి అక్కడికి పొమ్మనగానే అది పోవును; మీకు అసాధ్యమైనది ఏమియు ఉండదు." అయితే ఈ విశ్వాసము దేవుని వాక్యమును వినుటద్వారా కలుగునని రోమా 10:17 లో చెప్పబడియున్నది.

దేవుని యొక్క వాక్యమే శరీరాన్ని ధరించి యేసుక్రీస్తాయెను. యేసుక్రీస్తు ద్వారా దేవుని వాక్యము మానవులకు ప్రత్యక్షపరచ

బడెను. యేసు ప్రభువు ఈ లోకమందు జన్మించక ముందునుండే, ఆది నుండియే యుండెను. "ఎవ్వడును ఎప్పుడైనను దేవుని చూడలేదు; తండ్రి రొమ్మున నున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలు పరచెను" (యోహాను 1:18).

యేసు తాను చేసిన అద్భుతములను తన మాటవలన చేసెను. అవన్నియును ఆయన వాక్‌శక్తివలన జరిగించబడెను. ఆయన వేల కొలది ప్రజలకు అద్భుతముగా ఆహారము పెట్టెను (మత్తయి 14:19), గొప్ప తుపానును అణచివేసెను (మత్తయి 8:26), రోగులను స్వస్థపరచెను (మత్తయి 8 : 3-8), చనిపోయిన వారిని లేవదీసెను (లూకా 7; 14: యోహాను 11:43). ఆయన కుంటివారికి నడువ శక్తి నిచ్చెను, గ్రుడ్డివారికి చూపునిచ్చెను, చెవిటి వారికి వినుటకు శక్తినిచ్చెను దయ్యములను వెళ్ళగొట్టెను. ఇవన్నియును ఆయన మాటయొక్క శక్తినిబట్టి ఆయన చేసెను.

దేవుని వాక్యమునందలి శక్తివలన అపొస్తలులు అనేక అద్భుతములను చేసిరి. వారు శృంగారమను దేవాలయపు మంటపము దగ్గర ఒక కుంటివానిని బాగుచేసిరి (అపొ.కా. 3), లుద్దలో ఐనెయ యను పక్షవాయువు కలిగిన వానిని బాగుచేసిరి (అపొ.కా. 9:32-35), రోగులను బాగు చేసిరి, దయ్యములను వెళ్ళగొట్టిరి, చనిపోయిన వారిని లేవదీసిరి ఇదంతయును దేవుని వాక్యమునందలి శక్తివలన వారు చేసిరి.

అయితే ఆ శక్తి ఇప్పుడు ఎక్కడ ఉన్నది? అది యిప్పుడు కూడా దేవుని వాక్యమునందే యున్నది. "సువార్తనుగూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి ... రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది" అని రోమా 1:16 లో అపొ. పౌలు పలికెను. క్రైస్తవులుగా మార్పుజెందినవారి ప్రతి సందర్భములోను మొదట యేసుక్రీస్తుయొక్క సువార్త ప్రకటింపబడెను. ఎందువలన? దానిని నమ్ము ప్రతివానికి అది రక్షణ కలుగ జేయుటకు దేవుని శక్తియైనందువలన.

ప్రాకృతిక ప్రపంచము దేవుని మాటకు ఎదురాడలేదు. సమ
ప్రకృతి ఆయనకు లోబడును. గాని మానవు డొక్కడు మాత్ర
ఎదురాడును. అయితే ఎదిరించువాడు తనమీదికి తానే శిక్ష తెచ్చు
కొనును (రోమా 13:2). కావున మనము వినిన సంగతులను విడిచి
పెట్టి కొట్టుకొని పోకుండునట్లు వాటియందు మరి విశేష జాగ్రత్తకలి
యుండవలెను. ఎందుకనగా దేవదూతలద్వారా పలుకబడిన వాక్యము
స్థిరపరచబడి నందున ప్రతి అతిక్రమమును అవిధేయతయు న్యాయ
మైన ప్రతిఫలము పొంది యుండగా, ఇంతగొప్ప రక్షణను మనము నిర్ల
క్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము ?'' (హెబ్రీ 2:1-3).
దేవుని వాక్యమును మనము ఎదురాడిన యెడల ఆయన ఆత్మను ఎదు
రాడినట్లే యగును (అపొ. కా. 7:51). ఆయన వాక్యమును నిరా
రించిన ప్రతీవానికి ఆయన తీర్పుతీర్చును. "నన్ను నిరాకరించి నా
మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చు వాడొకడు కలడు; నేను
చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పుతీర్చును'' అని యేసు
ప్రభువు పలికెను (యోహాను 12:48).

యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించుము, నీపాపము
విషయమై మారుమనస్సు పొందుము, యేసుక్రీస్తు దేవుని కుమారుడని
మనుష్యుల యెదుట ఒప్పుకొనుము, పాపక్షమాపణ నిమిత్తము నీటిలో
ముంచడము బొందుము. అప్పుడు నీవు తీర్పులోనికి రాక జీవములో
ప్రవేశింతువు. ఆయన మాటలకు అవిధేయత చూపువారిని ఆయన
ప్రతి దండన చేయును సుమా !

## క్రీస్తు రెండవ రాకడ
## (THE SECOND COMING OF CHRIST)

క్రీస్తు ఒకసారి వచ్చెను గాని ఆయన మరల వచ్చుచున్నాడు
గతములో ఆయన మొదట వచ్చెను. భవిష్యత్తులో ఆయన రాబో
చున్నాడు: మొదటిసారి ఆయన శరీరధారియై వచ్చెను. రెండవసా

మహిమగల ప్రభువువలె వచ్చును. ముందు ఆయన మానవ రక్షకునిగా వచ్చెను. ఇపుడు మానవ తీర్పరి వలె మరల వచ్చుచున్నాడు. ఆయన ఎంత నిజముగ తిరిగి వెళ్ళెనో అంత నిజముగ తిరిగి వచ్చును.

ప్రభువు శిష్యుల యొద్దనుండి వెళ్ళిపోకముందు వారికిట్లు వాగ్దానము చేసెను: "నేను వెళ్ళి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండు లాగున మరల వచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసికొనిపోదును (యోహాను 14 : 3). ఆయన ఆరోహణుడైనపుడు "ఈ మాటలు చెప్పి వారు చూచుచుండగా ఆయన ఆరోహణమాయెను. అప్పుడు వారి కన్నులకు కనబడకుండా ఒక మేఘము ఆయనను కొనిపోయెను. ఆయన వెళ్ళుచుండగా వారు ఆకాశమువైపు తేరి చూచుచుండిరి. ఇదిగో తెల్లని వస్త్రములు ధరించుకొనిన యిద్దరు మనుష్యులు వారియొద్ద నిలిచి – గలిలయ మనుష్యులారా మీరెందుకు నిలిచి ఆకాశమునైపు చూచుచున్నారు? మీ యొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీయేసే; ఏరీతిగ వెళ్లుట మీరు చూచితిరో ఆరీతిగనే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి (అపొ. కా. 1:9–11).

క్రీస్తు తిరిగి వచ్చునని, వచ్చి తన శిష్యులతో కూడా యెరూషలేము నుండి వెయ్యేండ్ల పరిపాలన కొనసాగించునని చెప్పువారున్నారు. అయితే బైబిలు అట్లు బోధించుటలేదు. ఆయన రాజ్యము స్థాపింపబడే యున్నది. అది వాక్యానుసారముగ క్రీస్తు సంఘమై యున్నది. అయితే యేసు పరలోకమునకు ఏరీతిగ వెళ్ళెనో, ఆరీతిగనే తిరిగి వచ్చును. అయితే క్రీస్తు తన పాదములను మరల భూమిపై మోపునని వాక్యము నందు ఎక్కడను వ్రాయబడలేదు. కాని క్రీస్తు మేఘారూఢుడై వచ్చునని, ప్రభువును ఎదుర్కొనుటకు మనము ఆకాశమండలమునకు మేఘముల యందు కొనిపోబడుదుమని వాక్యము బోధించుచున్నది:

"సహోదరులారా నిరీక్షణ లేని యితరుల వలె మీరు దుఃఖ పడకుండు నిమిత్తం, నిద్రించు చున్నవారిని గూర్చి మీకు తెలియ కుండుట మాకిష్టము లేదు. యేసు మృతి పొంది తిరిగి లేచెనని మనము నమ్మిన యెడల అదే ప్రకారము యేసునందు నిద్రించిన వారును దేవు డాయనతో కూడా వెంటబెట్టుకొని వచ్చును. మేము ప్రభువు మాటను బట్టి మీతో చెప్పునదేమనగా, ప్రభువు రాకడకొరకు సజీవులమై నిలిచి యుండు మనము నిద్రించిన వారికంటె ముందుగా ఆయన సన్నిధి చేరము. ఆర్భాటముతోను, ప్రధాన దూత శబ్దముతోను, దేవుని బూర తోను, పరలోకము నుండి ప్రభువు దిగివచ్చును: క్రీస్తు నందుండి మృతులైనవారు మొదట లేతురు ఆమీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడా ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశ మండలము నకు కొనిపోబడుదుము. కాగా మనము సదా కాలము ప్రభువుతో కూడా ఉందుము. కాబట్టి మీరు ఈ మాటలచేత ఒకని కొకడు ఆదరించుకొనుడి. (1 థెస్స 4:13-18).

క్రీస్తు మరల ఎప్పుడు వచ్చును? ఆయన రెండవరాకడను గూర్చి అనేకులు జోస్యము చెప్పిరి. ఆయన రాకడ సమయమును బైబిలు దృష్టాంత రూపముగ బయలు పరచెననియు, దాని నిగూఢ రహస్యములు అర్థము చేసికొనగలిగితి మనియు, అందుచే ప్రభువు రాకడ సమయము ఎప్పుడో ఖచ్చితముగ చెప్పగలమనియు కొందరు భావించిరి. ఉదా :- విలియం మిల్లర్ అనునతడు ఈ విధముగ చెప్పియున్నాడు: క్రీస్తు "మార్చి 21,-1843-44 సం॥ లలో వస్తాడని తనయొక్క ఎడ్వెంటిస్టుల సంఘమునకు బోధించుచున్నాడు. అయితే ఆ సంఘసభ్యులు అందరు వారి ఆస్తి అమ్మి బీదలకిచ్చి "కొండలపై, మేడలపై, చెట్లపై, కూర్చుని ఎదురుచూచి మోసపోయిరి." అట్టి ప్రజలందరు తమ్మును తామే హేళన చేసుకొనిరి. అయితే ప్రభువు రాకడ ఎప్పుడో ఎరిగిన మానవుడు ఈ భూమిమీద ఎవడును లేడు. ఆయన రాకడసమయము

తండ్రికి ఒక్కనికి మాత్రమే తెలియును. (మత్తయి 24:36): కనుక మనమెట్లు చెప్పగలము?

ప్రభువు దొంగ వచ్చినట్లు వచ్చునని వాక్యము చెప్పుచున్నది. ఆయన దొంగ యని కాదుగాని, దొంగవలె ఆయన వచ్చును అంటే ఆయన మనము అనుకొనని సమయమున వచ్చును. రాత్రివేళ దొంగ ఏలాగు వచ్చునో ఆలాగే ప్రభువు దినము వచ్చును. ఉదా :- ప్రసవ వేదన ఎప్పుడు వచ్చునో ఎవరికి తెలియదు, ఆకస్మికముగ తటస్థించును (1 థెస్స 5 : 2-4). కనుక మీరెంత మాత్రము తప్పించుకొనలేరు.

మరియు ప్రభువు రాకడనుగూర్చి మనకు తెలిసిన కొన్ని సంగతులు : "అందరు ఆయనను చూచెదరు". ఇదిగో ఆయన మేఘారూఢుడై వచ్చుచున్నాడు ప్రతి నేత్రము ఆయనను చూచును (ప్రకటన 1:7): తరువాత "ఆకాశము, భూమియు, దాని మీదనున్న కృత్యము లన్నియు కాలిపోవును మహావేండ్రముతో లయమైపోవును, పంచభూతములు కాలిపోవును" (1 పేతురు 3 ; 10). ప్రభువు ప్రతి దండన చేయుటకు వచ్చుచున్నాడు. "ఆయన అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై దేవుని ఎరుగనివారికిని, సువార్తకు లోబడని వారికిని ప్రతి దండన చేయుటకు వచ్చుచున్నాడు (2 థెస్స 1 : 75).

మరల ప్రభువు వచ్చునపుడు, నీతిమంతులు అనీతిమంతులు లేపబడుదురు. మృతుల పునరుత్థానము జరుగును (యోహాను 5:28,29). ఆయన పెండ్లి కుమార్తె కొరకు, లేదా సంఘము కొరకు వచ్చుచున్నాడు, అది దేవుని రాజ్యమని పిలవబడెను. దాని నుండి ప్రభువు దూతలు దుర్నీతి పరులను సమకూర్చి అగ్నిగుండములో పడ వేయుదురు (ఎఫెసీ 5 : 27; మత్తయి 13 : 41-43); చివరిగా క్రీస్తు

ఈ లోకమునకు తీర్పు తీర్చుటకు రాబోవుచున్నాడు (మత్తయి 25; అపో. కా. 17:18; 2 కొరింథి 5:10).

అయితే ప్రభువు తప్పక వచ్చుచున్నాడు. ఎప్పుడో మన మెరుగము గాని ఆయన వచ్చుచున్నాడు. నీవు సిద్ధముగా నున్నావా? నీవు ఆయత్త పడవలసిన దినమిదే, రేపు ఆలస్యమగును (మత్తయి 24 : 36-39. లూకా 12 : 14-48). గనుక ఆయన రాజ్యములో ఉన్నామా? క్రీస్తు సంఘములో యున్నామా? దీనిని ప్రతి ఒక్కరూ పరిశీలించుకొనవలసి యున్నది.

— బి. తాతబ్బాయి

---

# క్రీస్తు సంఘమును గూర్చి నీవు ఎన్నడైనను విన్నావా?

## (*Have you ever Heard of The Church of Christ?*)

క్రీస్తు సంఘమును గూర్చి వినలేని అనేకులు ఈ దేశమందున్నారు. దానిని గూర్చి నీవు ఎన్నడైనను విన్నావా? లేని యెడల ఎందుకు వినలేదు? నీకొక బైబిలు ఉన్నదా? ఏ సంఘమును గూర్చి నీవు దానియందు చదువగలవు? నీవు ఆ గ్రంథమును మరియొకసారి చదివి చూచినయెడల అందు ఒక్క సంఘమును గూర్చి మాత్రమే చెప్పబడినది అది క్రీస్తుసంఘము. అందుచే నీవాసంఘమును గూర్చి ఎందుకు వినలేదు? మిగిలిన వారందరు ఎందుకు వినలేదు? మీవద్ద బైబిలు చాలాకాలము నుండి ఉన్నదిగదా? ఈ ప్రాంతప్రజలలో అనేకులు ఏదో ఒక సంఘమునకు చెందినవారు. అయితే క్రీస్తు సంఘ సంగతియేమి?

క్రీస్తుసంఘము లోకమందంతటా యున్నది. అది ప్రతిఊరులోను లేదుగాని ఎక్కడయితే మనుష్యులు బైబిలునుచదివి, బైబిలునుబట్టి మాత్రమే నడచుకొందురో అక్కడ నీవు దానిని కనుగొనగలవు. ఈ సంఘమొక డినామినేషన్‌గాని, దానిశాఖగాని లేదా మానవ కల్పితమైనది గాని కాదు. అది కేథలిక్కు లేదా ప్రొటెస్టాంట్ లేదా యూదుల సంఘము కాదు. అయితే అదేమిటి? అది బైబిలునందున్నట్టి సంఘము. ప్రభువునకు లోబడి ఆయనయందు నమ్మకముగా యున్న వారందరు అందుందురు.

ఈ సంఘస్థాపకుడు యేసుక్రీస్తు. ఈసంగతిని చదివి నీవే గ్రహించుము. మత్తయి 16:18 లో క్రీస్తు "ఈ బండమీద నాసంఘమును కట్టుదునని" చెప్పెను.

అది యెరూషలేము పట్టణమందు ఆరంభమాయెను. నీవు లూకా 24, అపొ.కా. 2 ను చదివినయెడల యిది సత్యమని నీవే గ్రహించగలవు. అది లండన్‌లోగాని, జర్మనీలోగాని, అమెరికాలోగాని ఆరంభింపబడలేదు గాని అది యెరూషలేములో ఆరంభమాయెను.

క్రీస్తు సంఘము క్రీ॥శ॥ 33వ సంవత్సరములో స్థాపించబడెను. అంటే అది యించుమించు రెండువేల సంవత్సరముల పురాతనమైనది. నీవు మరల అపొ.కా. 2వ అధ్యాయమును చదివిన సంఘారంభమును గూర్చియు, దాని జనన తేదీని గూర్చియు గ్రహించగలవు.

దానిని నిర్మించినవాడు క్రీస్తేగనుక, అది క్రీస్తు నామమును ధరించియున్నది. "క్రీస్తు సంఘములు మీకు వందనములు చెప్పుచున్నవి యని వ్రాయబడెను". (రోమా 16:16). దాని సభ్యులకుకూడా యిదే వర్తించును "మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి" (అపొ. కా. 11:26). బైబిలు ఒక్కటే క్రైస్తవులను చేయగలదు. ఇది జ్ఞాపక ముంచుకొనుము.

క్రీస్తు ఒకే ఒక సంఘమును స్థాపించెను. ఎఫెసీ 4:4 లో శరీర
మొక్కటే యని చెప్పబడెను. కొలస్సి 1:18 లో ఆ శరీరము సంఘమై
యున్నట్లు వ్రాయబడెను. గనుక సంఘము ఒక్కటే.

క్రీస్తు సంఘమునకు శిరస్సైయున్నాడు. "క్రీస్తు సంఘమునకు
శిరస్సై యున్న లాగున పురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు
(ఎఫెసీ 5 : 23). ప్రభువు సంఘమునకు ఈ లోకములో ఒక ప్రధా
కార్యాలయము (Head Quarters) లేదు. దానికొక భూసంబం
మైన అధికారి (Head) లేడు. క్రీస్తే ఆ యధికారి. ఆయన పరమం
దేవుని కుడిపార్శ్వమున ఉన్నాడు.

క్రీస్తు సంఘమునకు రక్షకుడై యున్నాడు. "క్రీస్తే శరీరము
రక్షకుడై యున్నాడని" ఎఫెసీ 5:23 చెప్పుచున్నది. గనుక ఎవడైన
రక్షణ నొందగోరినయెడల, అతడు క్రీస్తు సంఘ సభ్యుడై యు
వలెను.

క్రీస్తు సంఘముకొరకు చనిపోయెను (ఎఫెసీ 5:25; అపొ.
20:28). సంఘమును ఆయన అంతగా ప్రేమించెను. దానిని గూ
నీ అభిప్రాయ మేమి ?

రక్షింపబడినవారు సంఘముతో చేర్చబడిరి (అపొ. కా. 2:4
రక్షింపబడిన ప్రతివారిని క్రీస్తు సరియైన సంఘముతో అనగా తన సం
ముతో చేర్చును.

ఆయన తన సంఘముకొరకు తిరిగి వచ్చుచున్నాడు (ఎఫె. 5:2
ఆయన తిరిగి వచ్చినప్పుడు నీవు దానిలో సభ్యుడవు కానియెడల
గతి ఏమి ? దానిని గూర్చి నీవు ఆలోచించుము.

క్రీస్తు సంఘము ఈ ప్రాంతములో, ఈ పట్టణములో, ఈ సమా
ములో వచ్చియే ఉన్నది. నీవు ప్రభువును ప్రేమించి, ఆయన వ

మును గైకొని, దాని బోధకు లోబడిన యెడల నీవు కూడా ఆ సంఘ సభ్యుడవు కాగలవు. ఆలాగుచేయుట వలన నీవు దేవుని వాక్యము నందును, దేవుని యందును, ఆయన కుమారుడైన క్రీస్తు నందును విశ్వాసముంచగలవు (హెబ్రీ **11:6**, యోహా 14:1-3, రోమా 10:17). నీవు నీ పాపములను గూర్చి మారుమనస్సు పొంది ప్రభువు తట్టు తిరుగ గలవు (లూకా 13:3; అపొ.కా. 17:30; అపొ.కా. 2:38). అప్పుడు నీవు క్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొని (రోమా 10:10; మత్త 10:32), నీ పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుము (అపొ.కా. 2:38; మార్కు 16:16; రోమా 6:3, 4; గలతీ 3:26,27; 1 పేతు 3:21). దాని ఫలితముగా ప్రభువు నిన్ను తన సంఘములో చేర్చుకొనును (అపొ.కా. 2:47). అప్పుడు నీవు క్రైస్తవుడవగుదువు (1 పేతు 4:16). ఈవిధముగ నీవు నీ ఏరియాలో క్రీస్తు సంఘ సభ్యుడవగుదువు, ప్రభువును ప్రేమించి ఆయనకు విధేయతకలిగి నమ్మకముగా జీవించువారున్నంతకాలము అది నిలుచును. అయితే దీనిని బట్టి నీ వింకొక సంఘానికి గాని, డినామినేషన్‌కుగాని చెందినవాడవుకాలేవు. ఏలయనగా ప్రభువు సంఘ మొక డినామినేషన్ కాదు.

నీవు క్రీస్తు సంఘాన్ని గూర్చి ఇంకా తెలిసికొన గోరినయెడల నీ బైబిలును చదువుము. నీవు మాతో సంప్రదించి మేము ఇచ్చు ఉచిత బైబిలు కరస్పాండెన్స్ కోర్సులో చేరుమని నిన్ను ఆహ్వానించుచున్నాము.

"క్రీస్తు యేసు మూలముగా సంఘములో తరతరములు సదా కాలము మహిమ కలుగునుగాక" (ఎఫెసీ 3:21).

— జె. సి. ఛోట్.

## పెండ్లి పిలుపు

ఎఫెసీ 5:25-27; ప్రక 21:2

నా ప్రియకుమారుడు మానవాళిని పాపమునుండి రక్షించుటకై
రెండువేల యేండ్ల క్రిందట భూలోకమునకు నరావతారుడై వచ్చి
తన ప్రాణము నర్పించిన

## యేసుక్రీస్తుకును

(భూలోకమున కాపురమై పరిశుద్ధమైనదియునై
నిర్దోషమైనదియునై సంఘమని పిలువబడు

## పెండ్లికుమార్తెను

యిచ్చి పరలోకమందు మీరనుకొనని గడియలో వివాహము జరుపుటకు నిశ్చయింపబడినది కాన తాము కుటుంబ బంధుమిత్ర సమేతముగా పెండ్లివస్త్రము ధరించుకొని విచ్చేసి నన్నానందింపచేయ గోరుచున్నాను.

ఇట్లు, పరలోకపు తండ్రి.

—సరెళ్ళ జోసెఫ్, పెనుగుదురు.

From :
SATYAWAKKU
P.O. Box 80
KAKINADA-533 001

BOOK–POST
Printed Book Only

To
..................................
..................................
..................................